# పర్యాటక రంగం పై సమగ్ర అవగాహన

## విజయవంతమైన ఆర్ట్స్ కాలేజీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

4 వ సెమిస్టర్ లోని టూరిజం గైడెన్స్ చేస్తున్న రాజనీతి శాస్త్ర విద్యార్థులు కోనసీమ లోని ప్రధాన పర్యాటక కేంద్రాలైన అంతర్వేది, అప్పన పల్లి, ఆదుర్రులను సందర్శించారు.

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన భాగంగా ముందుగా కళాశాల నుంచి అంతర్వేది వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం సందర్శించారు. అనంతరం అన్నాచెల్లెల గట్టు గోదావరి మరియు సముద్రం కలిసే ప్రదేశం పడవలో వీక్షించడం జరిగింది. అదేవిధంగా సముద్ర తీరాన్ని సందర్శించారు. తదుపరి అప్పన్నపల్లి గ్రామంలో పురాతన దేవాలయమైన శ్రీ శ్రీ బాల బాలాజీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్టించిన ఆలయాన్ని దర్శించారు. మరియు స్వయంభుగా కొబ్బరికాయలో వెలిసిన బాల బాలాజీ స్వామి వారిని దర్శించారు. ప్రముఖ పర్యాటక ప్రాంతానికి ప్రసిద్ధి చెందిన ఆధూర్ లోని బౌద్ధ స్థూపాలకు నిలయమైన ప్రాచీన ప్రాంతాన్ని వీక్షించారు.

విద్యార్థుల్లో సహకార భావాన్ని, నాయకత్వ లక్షణాలని, నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో 22.1.2025 న అంతర్వేది, అప్పనపల్లి, మామిడికుదురు వంటి దర్శనీయ ప్రదేశాలను సందర్శించడం జరిగింది. విద్యార్థులు అందరూ ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ పి.బాబ్జీ, డాక్టర్ కె.సీతామహాలక్ష్మి, సయ్యద్ ఫరా ఎఙ్రూన్, శ్రీమతి కె.పిబిఎల్ సరోజ, సీ.హెచ్ రామారావు, ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీక్షణానంతరం ఈ యాత్రను ఉద్దేశించి విద్యార్థులు ఎంతో చరిత్ర కలిగినటువంటి పురాతనమైన ఆలయాలను సందర్శించడం, సముద్రంలో సాహస యాత్ర వారికి ఎంతో ఆనందాన్ని, నూతన ఉత్సాహాన్ని, పలు విషయాలను తెలుసుకోవడం జరిగింది అని ఈ పర్యాటక యాత్ర గురించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం ఇచ్చిన పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ వారికి మరియు కళాశాల ప్రిన్సిపల్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.


















A



Ā



ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం జనవరి 23, 2025 

# పర్యాటక రంగంపై అవగాహన



అంతర్వేది ఆలయంలో విద్యార్థులు, అధ్యాపకుల బృందం

ఏ.వి.ఏ రోడ్డు, న్యూస్ టుడే: రాజమహేంద్రవరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యాటక రంగంపై సమగ్ర అవగాహన క్షేత్రస్థాయి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నాలుగో సెమిస్టర్‌లోని టూరిజం గైడెన్స్ పేపర్ చేస్తున్న రాజనీతి శాస్త్ర విద్యార్థులు బుధవారం డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అప్పన్నపల్లి, ఆదుర్రు, అంతర్వేది ప్రాంతాలను సందర్శించారు. తొలుత అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకొని, అన్నాచెల్లెళ్ల కట్ట (సముద్రంలో నది కలిసే ప్రాంతం)ను పడవలోను, సముద్ర తీరాన్ని వీక్షించారు. అనంతరం మామిడికుదురు మండలం అప్పన్నపల్లిలోని బాలబాలాజీ ఆలయం, ఆదుర్రులోని ప్రాచీన బౌద్ధ స్తూపాలను సందర్శించారు. ఈ పర్యటనలో విద్యార్థులతోపాటుగా కళాశాల రాజనీతి శాస్త్ర ఆధ్యాపకులు బాబ్జి, డా.సీతామహాలక్ష్మి, సయ్యద్ ఫరా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
తూర్పుగోదావరి

గురువారం | 23 | జనవరి | 2025

# పర్యాటక రంగంపై సమగ్ర అవగాహన

**కంబాలచెరువు:** స్థానిక ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల పర్యాటక కేంద్రాల సందర్శన విజయవంతమైందని, పర్యాటక రంగంపై సమగ్ర అవగాహన పెంపొందించుకున్నామని విద్యార్థులు తెలిపారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన భాగంగా 4వ సెమిస్టర్‌లోని టూరిజం గైడెన్స్ పేపర్ చేస్తున్న రాజనీతి శాస్త్ర విద్యార్థులు కోనసీమలోని ప్రధాన పర్యాటక కేంద్రాలైన అంతర్వేది, అప్పనపల్లి, అదుర్రు తదితర ప్రాంతాలను బుధవారం సందర్శించారు. అంతర్వేది వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అన్నాచెల్లెలు కట్ట గోదావరి–సముద్రం కలిసే ప్రదేశం పడవలో ప్రయాణించి వీక్షించారు. అదేవిధంగా సముద్ర తీరాన్ని సందర్శించారు. అక్కడి నుంచి అప్పన్నపల్లిలో బాల బాలాజీ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆదుర్రులోని ప్రాచీన బౌద్ధ స్తూపాలను చూశారు. ఈ పర్యటన ఉద్దేశించి విద్యార్థులు మాట్లాడుతూ చరిత్ర కలిగిన పురాతన ఆలయాలను సందర్శించడంతో పాటు సముద్రంలో పడవ యాత్ర చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో సహకార భావం, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఆయా ప్రాంతాలను సందర్శించినట్టు చెప్పారు. కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు బాబ్జి, డాక్టర్ కె.సీతా మహాలక్ష్మి, సయ్యద్ ఫరా ఎశ్రూన్, కేపీబీఎల్ సరోజ, సీహెచ్ రామారావు, ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**పర్యాటక కేంద్రాల సందర్శనకు వెళ్లిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు**